నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 17 మార్చి 2025 పేజీలు 8




## భయపడటమా.. నా బ్లడ్‌లోనే లేదు

**నా అజెండా కందుకూరు అభివృద్ధి మాత్రమే**

**నేనేంటో సీఎం చంద్రబాబు, ప్రజలకు తెలుసు**

**గతంలో ఓడించేందుకు కుట్ర చేసిన వారే ఇప్పుడు రాళ్లు వేస్తున్నారు!**

**హామీలన్నీ నెరవేర్చాకే 2029లో ఓట్లు అడుగుతా: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు, మేజర్‌న్యూస్: భయపడటమా.. నా బ్లడ్‌లోనే లేదు, నేనేంటో సీఎం చంద్రబాబు, లోకేష్, ప్రజలకు తెలుసు.. నన్ను ఓడించేందుకు కుట్ర చేసిన వారు రాళ్ల వేస్తున్నారు.. సమయం వచ్చినప్పుడు చెప్తా.. అంటూ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొందరిపై నిప్పులు చెరిగారు.

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే నా అజెండా అని, ఎవరికో భయపడి రాజకీయాలు చేయాల్సిన అవసరం తనకు లేదని వ్యాఖ్యానించారు. తన వ్యక్తిత్వం ఏంటన్నది ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. తనంటే గిట్టనివారు, తనపై కావాలనే విషప్రచారాలు చేస్తున్నారన్నారు. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని, తాను నిరంతరం ప్రజల కోసమే పని చేస్తానని, వారికి

మిగతా 3లో

## గయాలు భూమిలో నకిలీ ఎస్ఆర్ నెంబర్

**ప్రొసిడింగ్ కాపీ లేకుండానే పొలం మాదంటున్న మాజీ ప్రభుత్వ అధికారి**

**40 ఏళ్ల నుంచి గయాలు భూమిలో అనుభవంలో ఉన్న తొమ్మిది మంది రైతులు**

**న్యాయం చేయాలని సాగులో ఉన్న రైతులు వేడ్కోలు**

పామూరు, మేజర్‌న్యూస్: అతను అప్పట్లో ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని అధికారులను లోబరచుకొని నకిలీ ప్రొసిడింగ్ కాగితాలు పుట్టించి ఏకంగా గయాల భూమిని కొట్టేయాలని అనుకున్నాడు. మా దగ్గర అన్ని కాగితాలు ఉన్నాయి పొలం మాదే అంటూ నేను ప్రస్తుతం మాజీ ప్రభుత్వ ఉద్యోగిని నాకు న్యాయం చేయండంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు.

పామూరు మండలంలోని గుమ్మలంపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే 2, 3, 4, 5 నెంబర్లలో 41.21





ఎకరాల గయాళు భూమి ఉన్నది. సెంటు పొలం లేని తొమ్మిది మంది రైతులు గాయాలు భూమిలో సుమారు 40 ఏళ్ల నుంచి సాగు చేస్తూ ఉన్నారు. అందులో ఉద్యాన

మిగతా 3లో

## సాధారణ మహిళగా రిమ్స్‌కు కలెక్టర్



- క్యాజువాలిటీ వార్డులో ఆకస్మిక తనిఖీ
- కలెక్టర్‌ను చూసి ఖంగుతిన్న డ్యూటీ సిబ్బంది
- డ్యూటీ డాక్టర్లు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం
- తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక
- రోగులతో మాటామంతీ, వైద్యసేవలపై ఆరా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పరిపాలనలో కలెక్టరమ్మ రూటే సపరేటు. వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లడం ఆమె ప్రత్యేకత. నిర్లక్ష్యపు అధికారుల నాడి తెలిసిన కలెక్టరమ్మ వారిని క్రమశిక్షణలో పెట్టేందుకు చేస్తున్న వినూత్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలతో జవాబుదారీగా ఉండాలన్న బాధ్యతను గుర్తెరిగేలా ఆకస్మిక తనిఖీలు అందుకు అద్దం పడుతున్నాయి. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా రిమ్స్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీతో



డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది ఖంగుతింటే, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అది జిల్లా కేంద్రమైన ఒంగోలులోని ప్రధానమైన ప్రభుత్వాసుపత్రి. శనివారం రాత్రి సుమారు 10:30 గంటలకు ఒక కారు ఈ ఆసుపత్రిలోకి వచ్చింది. కారు దిగిన ఒక మహిళ నేరుగా క్యాజువాలిటి వార్డులోకి వెళ్లారు. చికిత్స పొందటానికి కాదు. అక్కడ ఉన్న వారికి చికిత్స అందుతున్న తీరును పరిశీలించడానికి వెళ్లిన ఆ మహిళను చూసిన సిబ్బంది ఆశ్చర్యపోయారు. కారణం వచ్చింది సాధారణ మహిళ కాదు.. జిల్లా కలెక్టర్. ఔను.. ఒంగోలు

మిగతా 3లో

## నేటి నుంచి పది పరీక్షలు

**జిల్లా వ్యాప్తంగా 183 కేంద్రాలు, 29,602 మంది విద్యార్థులు**

**ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 పరీక్షా సమయం**

**పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు**

**మీడియాతో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్‌కుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్నాయని, పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం డిఆర్ఆర్ఎంఎం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కె.శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీవ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ 29,602 మంది విద్యార్థులలో బాలురు 14,994 మంది, బాలికలు 14,608 మంది ఉన్నారన్నారు. జిల్లాలో 183 పరీక్షా కేంద్రాలులో పరీక్షలు జరుగుతాయి అన్నారు. పరీక్ష ఉదయం 9:30 నుండి 12:45 వరకు జరుగుతాయి. ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్స్ స్క్వాడ్‌తో పాటు తొమ్మిది ఫ్లైయింగ్

మిగతా 3లో

## పది పరీక్షలకు పటిష్ట బందోబస్తు

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేత**

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెల్లడి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలియజేశారు. పరీక్ష వ్రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు సజావుగా జరిగేలా బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు



తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 183 కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత

మిగతా 3లో

# తెలుగు జాతికి జీవం పోసిన అమరజీవి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రాణ త్యాగంతో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన అమరజీవి పొట్టి శ్రీ రాములను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో ఆదివారం జరిగింది. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అధికారులు, పుర ప్రముఖులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అహింస పద్ధతిలో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీ రాములని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర సాధకుడిగా శ్రీ పొట్టి శ్రీరాములు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని శివలీల, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, డీఈఓ పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ, జిల్లా అధికారులు, టిడిపి నాయకులు రామ సుబ్బారావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి పీఠాధిపతి బగళాముఖి ఆలయానికి ఆగమనం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పెనుగొండ క్షేత్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద మహాస్వామి వారు తిరుమల పాదయాత్ర సందర్భంగా శ్రీ బగళముఖి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభముతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి పూజా కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. శ్రీ అమ్మవారి పూజా కార్యక్రమం స్వామివారే స్వయంగా చేయటం గమనార్హం. దేవస్థానా నికి సంబంధించిన అన్ని విషయాలను ఈఓ ద్వారా తెలుసుకొని వచ్చిన భక్తకోటికి అనుగ్రహ భాషణం చేశారు. ఎప్పటి నుండో ఈ ఆలయానికి రావాలని ఉన్నా ఈరోజు గోవింద దర్శనానికి వెళుతూ అమ్మ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉన్నదని ఆనందం వ్యక్తపరిచారు. వారి వెంట పరిసర గ్రామాల నుండి అనేకమంది ఆర్యవైశ్య ప్రముఖులు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి దేవస్థానం తరపున అమ్మవారి జ్ఞాపక అందజేయడమైనదని ఆలయ ఈఓ జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఏపి లోకాయుక్త న్యాయాధికారిణి రజని



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త న్యాయాధికారిణి ఉయ్యూరు రజని వెంకట రత్నాకర రెడ్డి దంపతులు అమ్మవారి ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి కార్యనిర్వహణాధికారికి అనేక సూచనలు లిఖితపూర్వకంగా తెలిపారు. వారు చెప్పిన సూచనలు తప్పనిసరిగా ఉన్నతాధికారుల అనుమతితో నిర్వహించగలనని ఈఓ తెలిపారు.చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా, పిట్టలవానిపాలెం తహసిల్దార్ దూళిపూడి వెంకటేశ్వరరావు, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. లోకాయుక్త దంపతులకు ఆలయం తరపున దుశాలువా, శేష వస్త్రము, అమ్మవారి జ్ఞాపకతో సత్కరించామని ఆలయ ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈఓ ఆర్ .శోభా చంద్ ఆదివారం తెలిపారు. ఈనెల 17వ తేదీ సోమవారం నుండి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు జరుగునున్న నేపథ్యంలో మండలంలో 4 పరీక్ష కేంద్రాలకు గాను నిజాంపట్నం జిల్లా పరిషత్ పాఠశాల నుండి 210 మంది, నిజాంపట్నం బీసీ హెల్పర్ రెసిడెన్సి పాఠశాల నుండి 152 మంది, అడవులదీవి జిల్లా పరిషత్ పాఠశాల నుండి 180 మంది, ముత్తుపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి 135 మంది మొత్తం 677 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఎవరైనా లేక విద్యార్థుల తల్లిదండ్రులైన పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు అనుమతి లేదు సోమవారం ఉదయం గం 9-30 ని పరీక్ష ప్రారంభం అవుతాయని మధ్యాహ్నం. గం12-45 ని ముగుస్తాయని తెలిపారు. కావున విద్యార్థులు 9 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు పరీక్ష వ్రాయుటకు ఆర్టీసీ అన్ని ప్రాంతాల నుండి రవాణా సౌకర్యం అందిస్తుందని ఆయన చెప్పారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు, ఆంధ్రులకు ప్రాంత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ కొనియాడారు. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఓ.ఎస్. ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్, డాక్టర్ వై అరుణ కుమారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి పద్మ, దిలీప్ సేన్, నూకరత్నం, లావణ్య, ఫణీంద్ర తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో పొట్టి శ్రీరాములు జయంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ పొట్టి శ్రీరాములు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అసోసియేట్ డీన్ బి రవి బాబు, శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముల జన్మదినం జరుపుకోవాలని ప్రతి ఆంధ్రుని బాధ్యత అని ఆయన సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని వారి జీవిత విషయాలనువిద్యార్థులంతా తప్పక చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అసోసియేట్ డీన్ బి రవి బాబు, ఓ ఎస్ ఏ డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, డాక్టర్ హెచ్ వి హేమకుమార్, డాక్టర్ కె.వి.ఎస్. రామిరెడ్డి, డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర పితామహుడు అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు అద్దంకి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లోని పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవి, మహా పురుషుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు అని కొనియాడారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఊటుకూరి రామకోటేశ్వరావు, అరవపల్లి హనుమంతరావు, గునుపూడి రఘురాం గుప్తా , అత్తులూరి రమేష్ బాబు, కూరపాటి రామకోటేశ్వరరావు, చామర్తి శ్రీనివాసరావు(బుల్లెట్), నాగసూరి హనుమత్ ప్రసాద్, ఉడతా సురేష్ , అయితా శివ నాగరాజు, కురిచేటి ప్రసాద్ (స్వీట్ షాప్), పొట్టి వెంకట శివ, చిన్ని ప్రసాద్, కురిచేటి శంకర్రావు, కొల్లిపర్ల రామారావు (హిందీ మాస్టర్), మారం మారుతి, అత్తులూరి రవికుమార్, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల జన సైనికులకు అభినందనలు: నామన



బాపట్ల, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు బాపట్ల నియోజకవర్గం నుండి హాజరైన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. బాపట్ల పట్టణం చీలు రోడ్డు సెంటర్ జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం లో నామన మాట్లాడుతూ మార్చి14 న పిఠాపురం చిత్రాడ లో జరిగిన జయకేతన 12వ జనసేన పార్టీ ఆవిర్భావ సభకు బాపట్ల నియోజకవర్గం నుండి హాజరైన జన సైనికులకు వీర మహిళలకు అభిమానులకు, బాపట్ల పార్లమెంట్ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయులుకు, బాపట్ల నియోజవర్గ ఆవిర్భావ దినోత్సవ సమన్వయ కమిటీ సభ్యులు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి కు, బాపట్ల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబుకు, కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణకు, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ కు, పవన్ కళ్యాణ్ అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సినిమా సాహిత్య నిఘంటువు సముద్రాల



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: సముద్రాల రాఘవాచార్య సినిమా సంభాషణల నిఘంటువు అని రావూరి నరసింహ వర్మ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన సముద్రాల రాఘవాచార్య 57 వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. సముద్రాల దాదాపు 100 చిత్రాలకు సంభాషణలు రచించారు అన్నారు.1000 కి పైచిలుకు పాటలు రచించి తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ సముద్రాలకు ముందు సినిమా సంభాషణలు నాటకీయంగా సహజత్వానికి దూరంగా ఉండేవన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ సముద్రాల హిమగిరి సొగసులు, హాయి హాయిగా ఆమని సాగే ,జీవితమే సఫలము, కుడిఎడమైతే పొరపాటు లేదోయ్, ప్రియురాల సిగ్గేలనే,ఎవరి కోసం ఈ మందహాసం, రారోయి మా ఇంటికి, నీలకంథరా, దేవ దేవ ధవళాచల మందిర, రామ కథను వినరయ్యా, వంటి నవరస భరిత గీతాలు రచించి తెలుగు ప్రేక్షకులను అలరించారన్నారు .ఈ సభలో ఎన్ కృష్ణ, ఎం జాకబ్, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కస్తూరి శ్రీనివాసరావు, డి శామ్యూల్, కాళిదాసు తదితరులు సముద్రాల సీనియర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## న్యూటన్ బెల్ టవర్ ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం సిబిజెడ్ చర్చి ఆవరణలో నూతన ఓముగా ,రూ. 40 లక్షల రూపాయలతో నిర్మించిన న్యూటన్ బెల్ టవర్ ను సంఘ సెక్రటరీ జె. క్రిస్టఫర్ అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించి అనంతరం దీని నిర్మాణమునకు పూర్తి ఆర్థిక సహకారమును అమెరికా నందు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న బాపట్ల సంఘ సభ్యులు, స్థానికులు తాడికొండ శామ్యూల్ జాన్సన్ కుటుంబ సభ్యులు ఆదివారము ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ కాపరులు: రెవరెండ్ :యం. పవిత్ర కుమార్, రాహుల్ దేవ్, కె.జె.వి. శుభకర్, టి.ప్రేమ్చంద్ , దానియేల్, స్త్రీల సమాజ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించండి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పన్ను, నీటి కుళాయి పన్ను, చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి ఎం .శ్రీనివాసరావు గ్రామ ప్రజలను కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తన సిబ్బంది ద్వారా ప్రజల వద్దకు పంపించి ఇంటి పన్ను వసూలు చెల్లించకుండా ఉంటే మన గ్రామ అభివృద్ధికి అడ్డుకున్న వాళ్ళం అవుతామని నూటికి నూరు శాతం పన్ను చెల్లించి జిల్లా స్థాయిలో నిజాంపట్నం పంచాయితీని మొదటి స్థానంలో నిలబెట్టడంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను వసూళతో ముడిపడి ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను నిజాంపట్నం కి తెచ్చుకునే విధంగా గ్రామ ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నామనారు ఆర్థికవంతులు, విద్యావంతులు, వివిధ రకాల వ్యాపారస్తులు ప్రజలందరూ ఇంటి పన్ను చెల్లించి గ్రామ అభివృద్ధికి దోహదపడతారని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి ప్రజల పైనే ఆధారపడి ఉందని ప్రజలందరికీ సహకారంతోనే అభివృద్ధికి శ్రీకారం చుట్టాదామని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమం, సామజిక న్యాయానికి పెట్టింది పేరు చంద్రబాబు

## విజనరీ లీడర్ చంద్రబాబు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్న్యూస్:చంద్రబాబు శాసనసభలో తొలి ప్రమాణ స్వీకారానికి నేటితో 47 ఏళ్లు పూర్తి అయ్యాయని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీఅన్నారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఒక దార్శనికుడు అయినటు వంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 15-1978వ సంవత్సరం తొలి సారిగా శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి నేటితో 47 ఏళ్ల పూర్తి అయ్యిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయానికి పెట్టింది పేరు నారా చంద్రబాబు నాయుడు అని, దానికి ఉదాహరణ విజన్ 2020 కల సహకారమై, ఐటీ రంగాన్ని తీసుకువచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించి సంపద సృష్టించిన ఘనత చంద్రబాబునాయుడుకి దక్కిందన్నారు. నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో పౌరుల తలసరి ఆదాయాన్ని పెంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు.నాడు సైబరాబాద్, నేడు ప్రజా రాజధాని అమరావతి, పోలవరం సృష్టితో చారిత్రక విజయాలను అందుకున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు. తెలుగు గంగ ద్వారా కృష్ణ, పెన్నా నదులను అదేవిధంగా పట్టిసీమ ద్వారా కృష్ణ, గోదావరి నదులను అనుసంధానం చేసినమహో న్నత వ్యక్తి చంద్రబాబు అని ఆమె అన్నారు. చంద్రబాబు నాయుడు కంటే ముందు ముఖ్య మంత్రులుగా చేసిన వ్యక్తులు 5 మెగావాట్లు విద్యుత్తు సామర్థ్యం నెలకొల్పితే, చంద్రబాబు నాయుడు ఒక్కరే 15వేల మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల ప్లాంట్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో వెలుగులు నింపారని అన్నారునెల్లూరు చెన్నై జాతీయ రహదారికి బీజం వేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని సమైక్యాంధ్రలో 51 వేల కిలో మీటర్ల రహదారులు నిర్మించిన నేడు నవ్యాంధ్రలో 35 వేల కిలోమీటర్ల రహదారుల నిర్మా ణం చేపట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కు తుందన్నారు. విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లకు కల్పించినవ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మహిళలు మరొకరిపై ఆధారపడకుండా తమ సొంత కాళ్లపై నిలబడాలని ఉద్దేశంతో రాష్ట్రంలో తొలిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. ఆడబిడ్డల కళ్ళలో కన్నీరు చూడకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ అందించిన, కుల వృత్తుల వారికి పనిముట్లు అందించిన, ఎస్సీ ఎస్టీలకు కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా వాహనాలను అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని డాక్టర్ లక్ష్మి అన్నారు.

# భయపడటమా.. నా బ్లడ్‌లోనే లేదు

**మొదటి పేజీ తరువాయి** మాత్రమే జవాబుదారీగా ఉంటానని అన్నారు. రామాయ పట్నం పోర్టుకు సంబంధించి రైతులకు నష్టపరి హారం విషయంలో తాను వారికి పూర్తిగా అండగా నిలిచానని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. నష్టపరిహారం పెంచి ఇవ్వాలని కోరుతూ మంత్రులను, ఉన్నతాధికారులను అనేకసార్లు కలిశానని తెలిపారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని మాత్రమే పోర్టు వారిని కోరానన్నారు. పోర్టు పనులను ఒక కొత్త సంస్థ దక్కించుకుని 20 రోజులు కూడా కాలేదని, ఇంతలోనే తాను వారిని బెదిరించినట్లు ఒక పత్రికలో కథనం రావడం పూర్తిగా అవాస్తవమ న్నారు. కర్లపాలెం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విషయం లో ప్రజలకు నష్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు వల్ల భూములిచ్చిన రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వారికి న్యాయం చేయాలంటూ మంత్రులను ఉన్నతాధి కారులను అనేకసార్లు కలిశానన్నారు. పోర్టుకు భూములు ఇచ్చినవారికి అన్ని విధాలా న్యాయం జరిగే వరకు నిరంతరం ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. అందులో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నిర్వాసితులకు మంచి ప్యాకేజీ అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

**సమయం వచ్చినప్పుడు చెప్తా..**

నేను కందుకూరు ఇంచార్జిగా వచ్చినప్పటి నుంచే తెర వెనుక కుట్రలు మొదలయ్యాయని, తనకు బీఫామ్ రాదంటూ కొన్ని పత్రికలు రాశాయని గుర్తుచేశారు. టికెట్ వచ్చాక ఎన్నికల్లో ఓడించడానికి కూడా ప్రయత్నాలు చేశారన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే, ఇప్పుడు విషప్రచారాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. ఈ అసత్య ప్రచారాల వెనక ఎవరున్నారో అందరికీ తెలుసన్నారు. వారి కుట్రలను ప్రజలు ఎంత మాత్రం నమ్మబోరని ప్రజల ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి వచ్చానన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎందాకైనా వెళ్తానని, తెర వెనక కుట్రలు చేస్తున్న వారికి సరైన సమయంలో సమాధానం చెబుతానని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఏదేదో జరిగిపోతోందని కొంతమంది ప్రచారం చేస్తున్నా రని, తనపై అవాకులు చవాకులు పేలుతున్నా రని అన్నారు. అవన్నీ ప్రజల కోసమే భరిస్తు న్నానని చెప్పారు. లక్ష్మీనరసింహస్వామి భక్తుడినైన తనను, ఆయనే సన్మార్గంలో ముందుకు తీసుకువెళతాడన్నారు. నియోజకవర్గం ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో నెరవేర్చి, 2029 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఎమ్మెల్యేగా గెలిచిన ఎనిమిది నెలల కాలంలోనే నియోజకవర్గంలో కోట్లాది రూపాయ లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇటీవల కందుకూరు వచ్చిన పుడు నియోజకవర్గంలోని 19 పంచాయితీల్లో తాగునీటి సమస్య గురించి వివరించగా, ఆయన తక్షణమే స్పందించి 22కోట్లు మంజూరు చేశారని చెప్పారు. కందుకూరు మున్సిపాలిటీకి కూడా సీఎం చంద్రబాబు 50కోట్లు ఇస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీకి కట్టుబడి రెండు రోజుల క్రితమే తొలి విడతగా రూ.5కోట్లు మంజూరు చేశారని తెలియజేశారు.

కొండముడుసుపాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో అప్రూవల్ వచ్చిందన్నారు. సిటిఆర్ఐ నుండి వావివినగర్ వరకు రోడ్డు విస్తరణ త్వరలో జరుగుతుందని, రూ.8 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ కింద రూ.27కోట్లతో అభి వృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 120 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాలు అందించామని చెప్పారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గయాలు భూమిలో నకిలీ ఎస్ఆర్ నెంబర్

**మొదటి పేజీ తరువాయి** పంటలు బత్తాయి, మామిడి, యాపిల్ బేర్ తదితర పంటలు గత ఇరవై ఏళ్ల నుంచి సాగు చేసి ఆతోట అడవిని తలపించేలా ఉండడంతో ఆ భూమిపై కన్నుపడ్డ ఆ మాజీ ప్రభుత్వ ఉద్యోగి గత వైసీపీ ప్రభుత్వంలో తొమ్మిది మంది రైతులపై కేసులు నమోదు చేయించాడు. కానీ ప్రస్తుతం సాగులో ఉన్న రైతులు మాత్రం గయాళ భూమి కావడంతో కుటుంబ పోషణ జరిగేందుకు తాము ఉద్యానవన పంటలు సాగు చేశామని ప్రస్తుత రైతులు వాపోతున్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు తీసుకువచ్చి పొలం మాది అంటున్నారని ఒకే కుటుంబంలో 42 ఎకరాల గయాళు భూమి ఎలా ఇస్తారని వారిని ప్రశ్నించిన నా ఇష్టం అప్పట్లోనే ప్రభుత్వ ఉద్యోగిని కాబట్టి అప్పట్లో ఉన్న రెవెన్యూ అధికారులు నాకు సహకరించారు. మీరు ఇప్పుడు ఖాళీ చేసి వెళ్లి పోవాల్సిందే అంటూ రైతులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్లో కేసులు బనాయించి సాగులో ఉన్న మమ్ములను నాన ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు వాపోయారు.మాకు న్యాయం చేయండి గయాలు భూములో పంటల సాగు చేస్తున్నామని మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో బాధితులు వెళ్లి వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉందన్న చందంగా తయా రైంది అధికారుల పనితీరు. సాక్షాత్తు మంత్రి ఆదేశాలు ఇచ్చినప్పటికి కిందిస్థాయి అధికారులు అమలు పరచడంలో విఫలం చెందారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ఎస్ఆర్ నెంబర్ 297/11ఎ 1963 నకిలీదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆ ఎస్సార్ నెంబర్ పాములు తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద అడిగితే ఎస్ఆర్ నెంబర్ మా కార్యాలయంలో లభ్యం లేదని వెల్లడిం చారు. అధికారులను లోబరుచుకొని నకిలీ పత్రాలు తయారు చేశారని ఇప్పటికైనా అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రస్తుతం సాగులో ఉన్న తమ రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి**

స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థి మాస్ కాపీయింగ్‌కు పాల్పడే విద్యార్థులను డిబార్ చేస్తామన్నారు. మాస్ కాపీయింగ్ జరిగితే ఇన్విజి లేటర్‌లను తొలగిస్తామన్నారు. జిల్లాలో 618 పాఠశాలల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. వానిలో 248 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12,123 మంది, 21 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1892 మంది, 249 ప్రైవేట్ స్కూల్స్ 11,601 మంది, ఏమిది మున్సిపల్ స్కూల్లో 571 మంది 6 ఏపీ మోడల్ స్కూల్స్‌లో 648 మంది, 28 కేజీబీవీలలో 1019 మంది, మూడు ఏపి రెసిడెన్షియల్‌లో 208 మంది, 13 ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో 348 మంది, 11 బీసీ వెల్ఫేర్ స్కూల్లో 841 మంది, 26 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 313 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లోనికి సెల్ ఫోన్ లు అనుమతించ బడవన్నారు. విద్యార్థి అరగంట ముందు పరీక్షా కేంద్రాల్లోనికి వెళ్లాలన్నారు. చివరి నిమిషం వరకు పరీక్ష హాల్లోనే ఉండాలన్నారు. జిల్లాలో 6 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలు గుర్తించామని వాసిలో సీసీ కెమెరాలు నిఘాలో పరీక్షలు జరుగుతాయి అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా బెంచి మీద రాసే విధంగా వసతులు ఏర్పాటు చేశామని డ్రింకింగ్ వాటర్, విద్యుత్ సౌకర్యము, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. 240 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు కు డిస్క్రైబ్ ఏర్పాటు చేసేమన్నారు. జిల్లా పరీక్షల పరిశీలకులుగా అడిషనల్ డైరెక్టర్ ఏ. సుబ్బారెడ్డిని నియమించా రన్నారు. ఓపెన్ స్కూల్స్ 23 పరీక్షా కేంద్రాల్లో 1564 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వీరికి ఉదయం 9.30 గంటల నుండి 12:30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. గతంలో ఫెయిల్ అయిన వందమంది విద్యార్థులు కూడా పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగము సహాయ కమిషనర్ కె. శివకుమార్ పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పటిష్ట బందోబస్తు

**మొదటి పేజీ తరువాయి** వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేశామని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో పరిధిలో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం చేయడానికి పోలీస్ శాఖ ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ టీములు ఒంగోలులో ఆర్టిసి బస్టాండ్, నెల్లూరు బస్టాండ్, అంజయ్య రోడ్డు, కర్నూల్ రోడ్డు, మంగమూరు రోడ్డు, పలు సెంటర్‌లో ఉంటాయని, అత్యవసర పరీక్షల సమయంలో విద్యార్థులను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకొని వెళ్ళుటకు సంసిద్ధంగా ఉంటారని జిల్లా ఎస్పీ తెలిపారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించినందుకు విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండరాదని అన్నారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, వారికి ఎవరైనా సహకరించిన వారిపై విద్య నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన విద్యార్థులు పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం కొరకు వెంటనే డయల్:100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేశారు.

# తెదేపాలో చేరిన దోర్నాల సర్పంచ్ చిత్తూరి హారిక

పెదదోర్నాల, మేజర్న్యూస్: దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, వార్డు మెంబర్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు దర్గయ్యలు వారి అనుచరులతో కలిసి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.



# సాధారణ మహిళగా రిమ్స్‌కు కలెక్టర్



**మొదటి పేజీ తరువాయి** జిజిహెచ్ (రిమ్స్)లో వైద్య సేవలు అందుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించడం కోసం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీతో పాటు గైనిక్ వార్డు, రేడియాలజీ సెక్షన్లను పరిశీలించారు. విధులు నిర్వహించాల్సిన సీనియర్ వైద్యు లు ఆ సమయంలో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు వైద్య సేవలు అందుతున్న తీరును, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎక్స్‌రే, సిటి, ఎంఆర్ఐ స్కాన్ కోసం వచ్చిన వారికి ఎప్పుడు చేస్తున్నారు. ఎప్పుడు రిపోర్టులు ఇస్తున్నారు. తదితర వివరాలను పరిశీలించారు. స్కానింగ్ చేయడంలో రోగులను ఇబ్బంది పెట్టేలా జాప్యం చేస్తే సహించబోనని హెచ్చరించారు. సుమారు 11:45 గంటల వరకు ఆసు పత్రిలో గడిపిన కలెక్టర్.. పలువురు రోగులు, బంధువులతోనూ మాట్లా డారు. పారిశుద్ధ్యం సరిగా లేదని పలువురు చెప్పగా కలెక్టర్ పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్యులను, సిబ్బందిని హెచ్చరించారు.

# వేగంగా బ్రిడ్జి నిర్మాణ పనులు





## గొట్టిపాటి లక్ష్మి, ఎంపి మాగుంట చొరవకు రైతులు కృతజ్ఞతలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాసరెడ్డి కృషితో రైతులకు కష్టాలు తప్పాయి. మండలంలోని పసుపు గల్లు గ్రామంలోని రైతులు నడింపల్లి వారి కండ్రిగ భూములకు వెళ్ళంటే మధ్యలో గల చిలకలేరు వాగు దాటి వెళ్ళవలసి వుంటుంది. వర్షాలు పడితే వెళ్లాలంటే రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎనిమిది నెలలు పాటు వాగులో సుమారు ఐదు అడుగులు నీళ్లు ఉండేవి. వాగు దాటి అవతల గల పొలాలు లోకి వెళ్ళలంటే రైతులు తీవ్ర ఇబ్బందులు పడే వారు. సమస్యను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యంపి శ్రీనివాసరెడ్డి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. వెంటనే డాక్టర్ లక్ష్మి, యంపి స్పందించి బ్రిడ్జ్ నిర్మాణం నకు 40 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం బ్రిడ్జ్ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. సెట్స్ విధంగా పసుపు గల్లు గ్రామంలో ఐదు లక్షలు రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణపు పనులు జరుగుతున్నాయి. పసుపు గల్లు గ్రామంలోని పాతూరులో మంచి నీటి సమస్య ఉండేది. సమస్య పరిష్కారానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రెండు లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయించి బోర్ వేయించి ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసి తాగు నీరు ప్రజలకు అందిస్తున్నారు. ఏళ్ళ తరబడి పరిష్కారం కానీ సమస్యలకు నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యంపి మాగుంట శ్రీనివాసరెడ్డి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియచేశారు.

# వైద్యశాలలో నూతన పరికరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ వైద్యశాలలో దాతలు సహాయంతో ఆరు లక్షలు విలువైన నూతన పరికరాలను కొనుగోలు చేశారు. వీటిని కనిగిరి ష్యాషన్ సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆసుపత్రికి అవసరమైన మంచాలు, బెడ్లు, కుర్చీలు టేబుల్స్ ఫ్రిజ్లు ఆపరేషన్ థియేటర్లో పరికరాలను సమకూర్చుకోవాలని ఆయన అన్నారు. ఇలాంటి దాతలతో ప్రభుత్వ వైద్య శాలు బాగుపడతాయని నిరుపేదలు హాస్పిటల్లో చికిత్స పొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామల కాశిరెడ్డి, ఇంద్రభూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవికి ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు తెలుగు రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణాలను త్యజించిన అమరజీవి శ్రీరాములు అని, వారి ఆశయ సాధన కోసం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సోదరులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాండ్రకు మద్దతుగా బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో సాదారణ జనరల్ బాడి సమావేశాన్ని జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్లమంద ఖర్చులు జమలు తెలియజేసిన అనంతరం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పలు రకాల మాజీ సైనికుల సమస్యల పై చర్చించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. వచ్చే ఆదివారం అనగా 23 మార్చ్ 2025 వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల ఎన్నికలలో అధ్యక్షునిగా పోటీ చేసే స్థాయికి వెళ్ళే విధంగా తనకు అన్ని విషయాలలో సహకరించిన బాపట్ల జిల్లా లోని ప్రతి మాజీ సైనికుని కి ధన్యవాదాలు తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడితే ఇంకా రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించటానికి రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులకు అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రతి మాజీ సైనికుని సమస్యను తన కుటుంబ సభ్యుల సమస్య గానే భావించి పరిష్కరిస్తానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తాన్నారు. అనంతరం బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సైనికులు అందరూ తాండ్ర సాంబశివరావు కు సంపూర్ణ మద్దతు తెలియ జేసి, రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో అన్ని విషయాలలో అండగా ఉంటాము అని తెలియ జేశారు. బాపట్ల అనే కాకుండా ఉమ్మడి గుంటూరు జిల్లా వాసిగా స్టేట్ ప్రెసిడెంట్ అభ్యర్థి గా సరైన నాయకుడు తాండ్ర సాంబశివరావు పోటీ చేయటం మా ఉమ్మడి గుంటూరు జిల్లా లోని మాజీ సైనికుల కు అందరికీ గర్వ కారణం అని బాపట్ల అసోసియేషన్ సెక్రటరీ షేక్ కరిముల్లా తెలియ జేశారు. బైక్ గుర్తు పై ఓటు వేయా లని, తాండ్ర సాంబశివరావు నాయకత్వం వర్ధిల్లాలి అని హొరెత్తించి భారత మాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అశోధి రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు మరియు షేక్ నిజాముద్దీన్ లు, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి. కృష్ణా రావు, కే ఆంజనేయులు, అబ్దుల్ రజాక్, పూరి బండి సాంబశివరావు, ఏమినేని సురేంద్ర, ఎం.కె. రెడ్డి , మునిపల్లె శ్రీనివాసరావు, పూడా నాగరాజు, రాంప్ర సాద్ రెడ్డి, రామాంజనేయులు, ఎస్బిఐ ఖలీల్, కోకి ధర్మా రెడ్డి, పోతురాజు రెడ్డి, ప్రకాశం, రుక్మధర రావు, కరి సుబ్బా రావు, దోమా శివా రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలకి నిదర్శనం అమరజీవి: దామచర్ల సత్య




కొండపి, మేజర్‌న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అవతరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమేనని ఆంధ్ర రాష్ట్ర అవతరణని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. చెన్నైలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్మాణ కమిటీ అధ్వర్యంలో ఆదివారం జరిగిన 124వ జయంతి కార్యక్రమంలో దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసుకున్న గొప్ప త్యాగి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. తెలుగు ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా నంబర్ వన్‌గా నిలవాలన్నదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయ మన్నారు. అమరజీవి ఆశయాలకు అనుగుణంగా కూట మి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులను స్వాగతించి పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు యువనే త నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ పూర్ణచంద్రరావు, అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, సెక్ర టరీ, ట్రెజరర్ వి.కృష్ణరావు తోపాటు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అనంతరం తమిళనాడులో తెలుగు భాషకు కృషి చేసిన అధ్యాపకులను ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యను సన్మానించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధినుండి భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన ఐదుగురికి మైనేని రాజబాబు,మోటూరు రవి కుమార్,బాణవత్ దేవి భాయ్,సుగ్గుల బాల వేంకటేశ్వరమ్మ,నాలి చింతయ్య లు ప్రైవేట్ ఆస్పత్రుల లో అనారోగ్యంతో చికిత్సలు చేఇంచుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లు లను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో మైనేని రాజబాబుకు రూ 1,02,373 లుమోటూరు రవి కుమార్ కురూ 84,390 లు బాణవత్ దేవి భాయ్ కి రూ 50,000 లు రూ సుగ్గుల బాల వేంకటేశ్వరమ్మ కు రూ 38,000లు, నాలి చింతయ్య కు రూ 30,690 లుమొత్తం రూ 3,05,453లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు ఆదివారం అందించారు.ఈ కార్యక్రమంలో వెల్లటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగేశ్వరస్వామి వారి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠ





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం గొరిగపూడి(గర్గపురి)గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ భ్రమరీ దుర్గాదేవి సమేత శ్రీనాగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది.తొలుత దేవాలయంలో హెూమం నిర్వహించారు అనంతరం 9 గంటలకు స్వామి వారి విగ్రహ ప్రతిష్ట నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత కన్నుల పండుగగా జరిగాయి.ఈ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున,మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు లు విచ్చేసి పూజలు నిర్వహించారు.అనంతరం మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు జనసేన పార్టీ నాయకులు వల్లభనేని బాలశౌరి మరి యు మండలి బుద్ధ ప్రసాద్ కుమారులు వేరువేరుగా విచ్చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం వచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమా లను కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు, ఇక్కుర్తి శివయ్య,గరికిపాటి వెంకటేశ్వరరావు, దేవినేని నాగు,వీరంకి ప్రసాదు,చాటగడ్డ కోటేశ్వరరావు,వరి కోటి పున్నయ్య,వరికూటి రవి,ధూళి పాళ్ల నారాయణ,గ్రామ పెద్దలు,యువకులు పర్యవే క్షించారు.దేవస్థాన పునర్నిర్మాణం,స్వామి వారి విగ్రహ ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలకు విశేషంగా అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

# శ్రీరామ కోళ్లపౌల్ట్రీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే




గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్ము నూరు గ్రామంలో కర్నాటి రామిరెడ్డి నూతనంగా ఏర్పా టు చేసిన శ్రీరామ కోళ్ళ ఫౌల్ట్రీని గిద్దలూరు ఎమ్మెల్యే ము త్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యా జమా న్యం మంచి లాభాలతో అభివృద్ధి చెందాలని శుభాకాం క్షలు తెలియచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు అండగా ఉంటా: గొట్టిపాటి లక్ష్మి




దర్శి మేజర్ న్యూస్ మండలంలోని, చౌటపాలెం గ్రామం లోని టిడిపి సీనియర్ నాయకులు, మారం శ్రీనివాసరెడ్డి కుమార్తె ఇటీవల యాక్సిడెంట్ కారణంగా గుంటూరులోనే హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి,టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాస్పిటల్ కీ వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు, ట్రీట్ మెంట్ విధానం, అన్ని క్షుణ్ణం తెలుసుకొని సంబంధిత డాక్టర్స్ తో ప్రేత్యేకంగా మాట్లాడారు.పార్టీ అండగా ఉంటుంది అన్ని విధాల ఆదుకుంటాము అని భరోసా కల్పించారు.

## శ్రీ పదం గ్రాండ్ హెూటల్స్‌ను ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి మేజర్ న్యూస్. శ్రీ పదం గ్రాండ్ హెూటల్స్ ను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు.చిలకలూరిపేట, లోని ఎన్టీఆర్ సెంటర్ నందు ఆదివారం నూతన శ్రీ పదం గ్రాండ్ హెూటల్స్ అండ్ ఫంక్షన్ హాల్ ను దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర టిడిపి డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , శ్రీ పదం గ్రాండ్ హెూటల్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలి: కోట



దర్శి, మేజర్‌న్యూస్: యువత అమరజీవి పొట్టి శ్రీరాములను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని జిల్లా ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు కోట హనుమంతరావు కోరారు. ఒంగోలులోని వైశ్య భవన్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఆర్య వైశ్య సంఘము జిల్లా అధ్యక్షులు కోట హనుమంతరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోట హనుమంతు రావు పల్లపోతి వెంకటేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు అమరా నాగ భాను ప్రకాష్ రావు పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

## మహిళపై కేసు నమోదు




కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆదివారం ఓ మహిళపై కేసు నమోదు చేశామని కంభం ఎస్సై నరసింహారావు మీడియాకు వెల్లడించారు. సోషల్ మాధ్యమాలలో పాత్రికేయులను ఫోటోలు పెట్టి దూషిస్తున్న మహిళపై బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నరసింహారావు వెల్లడించారు. సోషల్ మాధ్యమాలలో రెచ్చగొట్టే విధంగా వ్యక్తిగతంగా దూషించడం శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం వంటివి నేరమని ఎస్సై తెలిపారు.

## 21న ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థల సంయుక్త నిర్వహణలో ఈనెల 21వ తేదీన శుక్రవారం ఉదయం పది గంటలకు స్థానిక జిల్లా గ్రంథాలయంలో "ప్రపంచ కవితా దినోత్సవ వేడుకల్ని" నిర్వహిస్తున్నట్లు నరసం గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ, కళామిత్ర మండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావులు ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈసభకు ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కాసు ఆదిలక్ష్మి,నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణలు, విశిష్ట అతిథులుగా జిల్లా గ్రంథాలయ ఉపగ్రంథపాలకురాలు శ్రీమతి బొమ్మల కోటేశ్వరి,పోతుల పెదవీరనారాయణ,కుర్రా ప్రసాద్ బాబు, ఓరుగంటి ప్రసాద్, డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, మిడసల మల్లికార్జునరావు,బీరం అరుణ తదితరులు పాల్గొంటారని తెలిపారు.సభానంతరం ఆహ్వాన కమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ అభిమానులు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజారోగ్యానికి చంద్రబాబు పెద్దపీట

### సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ




దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి చంద్రబాబు పెద్దపీట వేశారని.అందులో భాగంగా ప్రతి ఒక్కరు 25 లక్షలు రూపాయలు వరకు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలు పొందవచ్చు నని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.దర్శి లోని డాక్టర్ లక్ష్మి నివాసం వద్ద నియోజకవర్గం లోని ఐదు మండలాలోని 19మంది అర్హులకు 21,55,937 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ను డాక్టర్ లక్ష్మి పంపిణి చేశారు.పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు నాగులాపాటి శివకోటేశ్వరరావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, నియోజకవర్గం లోని వివిధ హెూదాలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ సి.హెచ్.ప్రవీణ్‌కుమార్



ముండ్లమూరు మేజర్‌న్యూస్: ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలని మారెళ్ల పి. హెచ్. సి వైద్య అధికారి డాక్టర్ సి. హెచ్ ప్రవీణ్ కుమార్ కోరారు. పూరిమెట్ల గ్రామంలో అంటు వ్యాధులు, డెంగీ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా ఆరోగ్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు.వైద్యాధికారి మాట్లాడుతూ నీటి నిల్వలు, మురికి నీటి గుంటలే దోమల పెరుగుదల జ్వరాల పెరుగుదలకు కారణమని పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సిబ్బంది ఇంటింటికి వెళ్లి జ్వరాలపై సర్వే నిర్వహించారు, మలేరియా రక్త పూతలు సేకరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి. వెంకటరావు ఇంటియజమానులకు ఆరోగ్య విద్య భోదించారు. ఆయుష్మాన్ భారత్ క్లినిక్ నిర్వాహకురాలు సి.హెచ్.ఓ లక్ష్మి 53 మందికి చికిత్సలు అందించారు. ఎ. ఎన్. యం మీరాభి ఆషాలు గ్రామంలో మురికి నీటి ప్రదేశాలను గుర్తించి వాడే నీళ్లలో స్టాక్ సొల్యూషన్ చల్లారు.ఈ కార్యక్రమం లో ఆషాలు, పంచాయతి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం స్టేషన్ రోడ్డులో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆదివారం ఆయన జయంతి సందర్భంగా వేటపాలెం అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక స్ఫూర్తి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రత్తి వెంకటసుబ్బారావు, సమితి, జిల్లా కార్యదర్శి ఊటుకూరి వెంకట నాగ శ్రీనివాసరావు, వేటపాలెం కన్వీనర్ లక్ష్మణస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ మనోహర్ లోహియా కార్యక్రమంలో ముఖ్యులు వెంకటసుబ్బారావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసినటువంటి దీక్ష ఫలితంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు సాధన మూలముగా ఆంధ్ర రాష్ట్ర సాధన జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లోహియా, నాగ శ్రీనివాసరావు, పట్టభద్రుల సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మి ప్రసాద్, సహాయ కార్యదర్శి చుండూరి నాగాంజనేయులు సభ్యులు, శరత్ బాబు, రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల మెడికల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నున్నా శివప్రసాద రావు, వాసవి కన్యపరమేశ్వరిదేవస్థానం పందిళ్ళపల్లి, అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, ఎస్సీ సామాజిక వర్గ రాష్ట్ర కార్యదర్శి బొల్లెపల్లి బెంజిమెన్, మైనార్టీ నాయకులు షేక్ షమీం, వేటపాలెం వైశ్య సంఘం అధ్యక్షులు పద్మనాభుని నారాయణరావు, రాష్ట్ర ఏపీటీఎఫ్ నాయకులు కోడె శ్రీనివాసరావు, మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి దివాకర్, వాక రామ చంద్రంరెడ్డి, సుబ్రహ్మణ్యం తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్షేత్ర సందర్శనలో వల్లూరు పాఠశాల విద్యార్థులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: క్షేత్ర సందర్శనలో వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాండ్రు రాహుల్, పులగుర కోమల్ కు అవకాశం దక్కింది. రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన, దృక్పథం పెంపొందించే ధ్యేయంతో రూపకల్పన చేసిన కార్యక్రమంలో భాగంగా శ్రీహరి కోటలోని షార్ కేంద్రం, బెంగళూరులోని విశ్వేశ్వరయ్య శాస్త్ర సాంకేతిక సందర్శనశాల, జవహర్ లాల్ నెహ్రు నక్షత్రశాల సందర్శనకు జిల్లా సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రణాళిక రూపకల్పన చేయబడినది. ఈనేపథ్యంలో మూడు రోజుల సందర్శనలో పాల్గొనేందుకు వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు రాహుల్, కోమల్ కు అవకాశం లభించింది. వీరి ఇరువురు విద్యార్థులు ఆదివారం ఉదయం సందర్శన ముగించుకొని తిరిగి పాఠశాల వద్దకు రాగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా విద్యాశాఖ అధికారికి, సైన్స్ అధికారి, జిల్లా సమగ్ర శిక్ష విద్య పర్యవేక్షణ అధికారులకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు మందాడి రమణయ్య ధన్యవాదములు తెలిపారు.

## రుణాలు, ఉద్యోగాలు ఇవ్వొద్దని సుప్రీంకోర్టు చెప్పిందా: నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ను వర్గీకరించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు పేరుతో, రాష్ట్రంలోని ఎస్సీలకు రుణాలు, ఉద్యోగాలు ఇవ్వకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రకాలయాపన చేస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, వర్గీకరణ అమలు చేసేంతవరకూ, రాష్ట్రంలోని ఎస్సీలకు సబ్సిడీ రుణాలను, ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వొ ద్దని సుప్రీంకోర్టు ఏమైనా చెప్పిందా చంద్రబాబు అని సూటిగా ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను రాష్ట్రాలు వర్గీకరించు కోవచ్చని రూలింగ్ ఇచ్చిందని, క్రిమి లేయర్ ఉండాలని చెప్పిందన్నారు. ప్రభుత్వం ఏదైనా చట్టం లేదా ఏదైనా జీఓ జారీ చేసిన ప్పుడు, ఆ చట్టం లేదా ఆ జీఓఏ తేదీ నుండి అమలు అవుతుందో పేర్కొంటారన్నారు. కూటమి పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్‌ను జిల్లాల వారీగా వర్గీకరిస్తామని ఇచ్చిన హామీని నాగేంద్ర తప్పు పట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఇటీవల జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేయటం రాజ్యాంగ విరుద్ధమని చెప్పటాన్ని నాగేంద్ర స్వాగతించారు.

## పోలేరమ్మకు పోటెత్తిన భక్తులు



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: మండల పరిధిలోని మార్కాపురం పొలిమేరలో వెలసిన శ్రీ మహాకాళి మహా లక్ష్మి మహా సరస్వతి త్రిమూర్త స్వరూపిణి శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవి ఉగాది ఉత్సవంలో భాగంగా మూడోవ ఆదివారం సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారికి బ్రహ్మశ్రీ దేవులపల్లి పవన్ కుమార్ శర్మ అమ్మవారికి బ్రహ్మ ముహూర్త సమయంలో షోడశోపచార పూజ పంచామృత విశేష ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించి తదనంతరం అలంకరణ అమ్మవారికి బాల అష్టోత్తర సహిత బాల సహస్రనామార్చన అనంతరం అమ్మవారికి ధూప దీప మహా నైవేద్య మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ సిబ్బంది వెన్న. శ్రీధర్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించి అమ్మవారికి పొంగల్లు సమర్పించి అమ్మవారి తీర్థ ప్రసాద స్వీకరించారు.

## నూతన గృహప్రవేశంలో అన్నా



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: మండలంలోని నాయుడుపల్లె గ్రామంలో పొందుగుల శ్రీనివాసరెడ్డి, కాశిలాక్ష్మి, పొందుగుల నారాయణరెడ్డి, సుమతి నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరై శ్రీ రామాసహిత సత్యనారాయణ స్వామివారి వ్రతంలో పాల్గొన్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అల్లూరి పోలేరమ్మ తల్లి కలశం బండి ఉత్సవంలో అన్నా



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: వైఎస్సార్సీపీ నాయకులు బట్టగిరి శేఖర్ రెడ్డి కుటుంబీకులు వారి మొక్కు మేరకు మార్కాపురం శ్రీ అల్లూరి పోలేరమ్మ తల్లికి కలశం బండి ఉత్సవం నిర్వహించారు. వారి ఆహ్వానం అందుకున్న మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కలశం బండి ఉత్సవ ఊరేగింపులో పాల్గొని, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చలివేంద్రం ప్రారంభం



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: వాసవి విజన్ క్లబ్ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భగా స్థానిక నెహ్రూ బజార్, రాచపూడి పుల్లయ్య ధర్మసత్రము నందు పొట్టి శ్రీరాములు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి జోహార్లు అర్పించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారము ఆదివారం నుండి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానంతరం మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి మోటపోతుల కిషోర్ కుమార్, ఐ.ఇ.సి ఆఫీసర్ దేసు వెంకట ప్రసాదరావు, గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, రీజియన్ సెక్రెటరి సూరే కేశవరావు, జోన్ చైర్పర్సన్ చినమనగొండ శివకుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, అవోపా సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఉచిత వైద్యసేవలు, ఔషధాలు పంపిణీ



పెద్దారవీడు, మేజర్న్యూస్: మండలంలోని చెరువు కట్ట సమీపంలో గల చెంచుగూడెం పాఠశాల నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ సేవ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి భజన గీతాలను ఆలపించారు. ఈ ఉచిత క్యాంపు నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మహిళలకు చెకప్ చేయగా ఫిజీషియన్ గా డాక్టర్ విజయ్ కుమార్, డెంటిస్ట్గా డాక్టర్ కిరణ్ వైద్య సేవలను అందించి మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ చెంచు గుడాలలో గల ప్రజలకు వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న మీకు వాటిని సద్వినియోగం చేసుకుంటూ మంచి భవిష్యత్తుకు బాసట వేయాలని తెలిపారు. అనంతరం నిత్యం ఉపయోగించుకునే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైజెనిక్స్ కిట్స్ను గూడెం లోని మహిళలకు అందించారు. అదేవిధంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, మార్కాపురం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శీలం రామకృష్ణారెడ్డి, ఐటి కోఆర్డినేటర్ రూపేష్, గ్రామ సేవ ఇన్చార్జి కసెట్టి బిక్షన్, మెడికల్ కోఆర్డినేటర్ రమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదయ్య, ఉపాధ్యాయురాలు బి.ప్రమీల, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు శుభాకాంక్షలు: బిజెపి ఇన్ఛార్జి



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త పివి కృష్ణారావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పరీక్షా సెంటర్లకు ఉదయం 8:30 గంటలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్షలు రాయడానికి కావలసిన హాల్ టికెట్, ప్యాడు, పెన్నులు, మొదలైనవి విద్యార్థులు తమ వెంట తీసుకెళ్ళాలని సూచించారు. ఉపాధ్యాయుల శ్రమను తల్లిదండ్రుల కష్టాలను విద్యార్థులు గుర్తుచేసుకొని పరీక్షలకు ఏ విధంగా అయితే సన్నద్ధం అయ్యారో అదే విధంగా పరీక్షలు వ్రాసే సమయంలో ఎలాంటి ఒడిదుడులకు, ఒత్తిళ్లకు లోను కాకుండా ,ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పదవ తరగతి ఫలితాలే జీవితంలో ఉన్నత చదువులకు తొలిమెట్టుగా భావించాలని అన్నారు. ప్రతి విద్యార్థి చదువును కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు బస్టాండ్ సెంటర్లో గల శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు పార్కులో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు, వాసవి సముదాయ సత్రం సభ్యులు ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పోలేపల్లి జనార్దన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ మూర్తి స్వాతంత్ర సమరయోధుడు పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఆ మహనీయుడు విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెలుగొండ ఆర్యవైశ్య సంఘం సత్రం అధ్యక్షులు కశెట్టి జగన్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని జీవించాలన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈర్ల వెంకటయ్య, కుందురు చిన్న కాసిరెడ్డి, కొలగట్ల భాస్కర్ రెడ్డి, బేడుదూరి పుల్లయ్య, భవనం రామకృష్ణారెడ్డి ఆర్యవైశ్య సభ్యులు నేరెళ్ల కార్తీక్, వాగిచర్ల మోహన్, జవ్వాజి వెంకటేశ్వర్లు, కశెట్టి రవి, సూరె సువర్ణ, దోగిపర్తి మల్లిఖార్జున, నేరెళ్ల కృష్ణ, గుణుపూటి వెంకటేశ్వర్లు, చెక్క బాల రంగం, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల సిఫార్సు లేకుండా మత్తు మాత్రలు విక్రయిస్తున్న మహిళ అరెస్ట్



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామంలో ఒక మహిళ అధిక మత్తుని విడుదల చేసే నొప్పి నివారణ మాత్రలు వైద్యుల సిఫార్సు లేకుండా విక్రయిస్తుందని పక్క సమాచారం రావడంతో శనివారం రాత్రి ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలతో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ పాలపర్తి గీతిక సిబ్బందితో కలిసి అకాస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలలో మహిళ ఇంటిలో 1600 మత్తు మాత్రలు స్వాధీనం చేసుకొని చీరాల డ్రగ్ ఇన్స్పెక్టర్కు అప్పగించారు. ఆ మహిళపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గీతిక మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అన్నారు. అలాగే మత్తు పదార్థాలు డ్రగ్స్, గంజాయి, నాటు సారా విక్రయిస్తున్న వారిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక పాఠశాలలో పండ్లు పంపిణీ



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మార్కాపురం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ బజార్లో ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జవహర్ నగర్లో ఉన్నటువంటి స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికలాంగుల పాఠశాలల్లో పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్క నాయకులు పొట్టి శ్రీరాములు ని ఆదర్శంగా తీసుకొని తాను చేసిన త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిందని తాను చేసిన త్యాగాలు ఏవైతే ఉన్నాయో మరువకుండా వారి అడుగుజాడలలో నడవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, మద్దెల లక్ష్మి, జి.సతీష్, పి.కామేశ్వరరావు, కడియం రామయ్య, వెంకటేశ్వర్లు, గురుమూర్తి, పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు అన్నా శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్న్యూస్: నేటి నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు గిద్దలూ రు మాజీ శాసన సభ సభ్యులు మార్కా పురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువును కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా విద్య చెప్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఆరెస్సెస్ శాఖా వార్షికోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్న్యూస్: స్థానిక కాశీనాయన ఆశ్రమంలో ఆరెస్సెస్ శాఖా వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వంద మందికి పైగా స్వయంసేవకులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వయం సేవక్ లు వ్యాయామం, యోగా, ఆసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంకు ముఖ్య వక్తగా హాజరైన ఆరెస్సెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ్ పుట్టుక, నిర్మాణం, ప్రస్తుతం ఉన్న స్థితి వివరించారు. సంఘ్ ప్రారంభం అయి వంద సంవత్సరాలు అవుతోంది అని, ఈ సందర్భంగా గ్రామగ్రామాన ఆరెస్సెస్ శాఖలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి రోజూ గంట సమయం శాఖలో ఉండడం వల్ల శారీరక మానసిక వికాసం జరుగుతుంది అని అన్నారు. ఉత్సవానికి ఖండ కార్యవాహ్ పంట శివ మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, విశ్వభారతి స్కూల్ కరస్పాండెంట్ రంగస్వామి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆసూలాల్, రమణయ్య, ఉదయ శంకర్, రంగనాయకులు, నాయక్, అజయ్, పండు, ఆనంద్, రమేష్ రెడ్డి, మహిళా ప్రతినిధులు పద్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మణికేశ్వరంలో అధికార పార్టీ నేతల ఫ్లెక్సీ చించివేత



అద్దంకి మేజర్న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామం ఎస్సీ కాలనీలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా మరియు కొంత మంది కార్యకర్తల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫ్లెక్సీలను ఉద్దేశపూర్వకంగా చించేసినట్లు స్థానిక నేతలు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా అమరజీవి జయంతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి స్థానిక గ్రంధపాలకుడు జి.రామాంజి నాయక్, సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### సీఐ సుబ్బారావు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: వేసవిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేయటం అభినందనీయమని చీమకుర్తి సి.ఐ సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం చీమకుర్తిలోని పోలీస్ స్టేషన్ వద్ద 10వ తరగతి 1985 -86 గవర్నమెంట్ హై స్కూల్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని చీమకుర్తి సిఐ ఎం సుబ్బారావు ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి సీఐ సుబ్బారావును పూర్వపు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్.మారం వెంకారెడ్డి, ముప్పూరి రంగారావు గోపరుపు శ్రీనివాసరావు, గుద్దంటి వెంకటరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, మారం శ్రీనివాసరెడ్డి, సూది శ్రీకాంత్, గోనుగుంట శ్రీనివాసరావు, తాటికొండ రామ్మోహన్, అప్పనబోయిన శ్రీనివాసరావు, బక్క రత్నం, బొమ్మల చిన్న అంకయ్య జగన్నాథం హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సంక్షోభంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చీమకుర్తి లో వివిధ ఫ్యాక్టరీలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఎక్స్‌పోర్ట్ చేయడానికి కావలసిన చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని, విద్యుత్ యూనిట్ రెండు రూపాయలకు ఇస్తామన్నది అమలు చేయాలని, గ్రానైట్ పరిశ్రమంలోకి కార్పొరేట్ కంపెనీల రాకుండా నివారించాలి, వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న చిన్న పరిశ్రమలకు రాయితీలు ఇచ్చి ఆదుకోవాలని, కార్మికుల ఉపాధిని నిలబెట్టాలని కోరినారు, కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని,వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకట్రావు, పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు టి రామారావు, కె చిన్నపరెడ్డి, బి ఓబులేషు, ఎం లక్ష్మీనారాయణ, జి.శంకర్ కె.శంకరు, ఎం.ఆంజనేయులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆత్మత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు .స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు కనిగిరి ప్రాంతానికి చెందినవాడు కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యంతోపాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి ,రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, కొలిపర్తి మారుతీ కుమార్, షేక్ అహ్మద్, ఐవి నారాయణ, కె.నాగ ప్రసాద్, సంధాని, కె.సురేష్, సిహెచ్ తిరుపాలు, ఓలేటి చిన్నా, ఎస్టీఆర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం కార్యకర్తలకు భరోసా

**మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు అన్ని విధాలా భరోసా ఉంటున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) అన్నారు. ఆదివారం మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలో ఇటీవల టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న పలువురు కార్యకర్తలకు సభ్యత్వకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాదభీమా కల్పిస్తున్నట్లు అంతే కాకుండా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు అదేవిధంగా టిడిపి అధిష్ఠానం సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలను ప్రత్యేకంగా గుర్తించి అన్ని విధాలా ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, చెర్లోపల్లి సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేయాలి

**మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి – సిపిఎం ప్రజా చైతన్యయాత్ర బృందం ధర్నా**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిపిఎం ప్రజా చైతన్య అధ్యయన యాత్ర బృందం జీవుజాతా ప్రచారం చేయడం జరిగింది. ఈ జాతాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.సోమయ్య మాట్లాడుతూ మార్కాపురం రెవిన్యూ డివిజన్ అత్యంత వెనకబడిన ప్రాంతమని ఈ ప్రాంతానికి జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలని, మార్కాపురం జిల్లా కేంద్రంగా ఐదు నియోజకవర్గాలను కలిపి పశ్చిమ ప్రకాశం జిల్లాగా ప్రకటించాలని, రాయవరం దగ్గర నిర్మిస్తున్న మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వీటికి సరిపడేంత బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన మార్కాపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర జరుగు ధర్నాలో గిద్దలూరు ప్రాంతం ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ ప్రచార యాత్రలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని వీటన్నిటిని మార్కాపురం ఆర్డీవోకి వినతిపత్రం ద్వారా తెలియజేస్తా మని అన్నారు. ఈ ప్రచారయాత్రలో సిపిఎం జిల్లా నాయకులు డీకేఎం రఫీ సిపిఎం నాయకులు టి.ఆవు లయ్య, ఎస్కే అన్వర్, డి.థామస్, వై.సింగరయ్య, పి.రూబేన్, ఎస్.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గునుపూడి సుబ్బారావు కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: ఆర్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గునుపూడి సుబ్బారావు, వరలక్ష్మమ్మల మనవరాలు, వాసవికళ్యాణ సదన్ అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు(జిసి) సునీత దంపతుల ఏకైక కుమార్తె యామిని, వెంకట ఆశిష్ ల వివాహ మహోత్సవ వేడుకలు శనివారం స్థానిక వాసవి కళ్యాణ సదన్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. వివాహ మహోత్సవ వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, గునుపూడి మాధవి,గునుపూడి మధుసూదన్ రావు దంపతులు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి,అన్నా వెంకటరాంబాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, మార్కాపురం మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, కందుల రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ ఎంపీటీసీ ఇమామ్ సాహెబ్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య,మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాసులు, ముప్పల పార్థసారథి ,రవ్వ సుబ్బారావు, భవాని శీను, సోమిశెట్టి శ్రీదేవి, వాసవి 11 ఫ్రెండ్స్, కిరణ్ మై, రైతు సంఘం నాయకులు సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, సామి రాజా తదితరులు పాల్గొన్నారు.

## నిర్మామహేశ్వరస్వామి ఆలయంలో శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు



పొదిలి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం శివలింగాన్ని సూర్య కిరణాలు తాకాయని శివాలయం ప్రతిపాదిక చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య తెలిపారు. పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి దర్శించుకోవడానికి ఉద యాన్నే వచ్చిన భక్తులు ఈ దృశ్యాన్ని చూసి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అరుదుగా జరిగే ఈ సంఘటన పట్టణంలో దావణంలా వ్యాపించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దృశ్యాన్ని చూసి తన్మయత్నం చెందారు. పార్వతీ సమేత నిర్మామ హేశ్వర స్వామి మహిమను చూసి భక్తులు పులకరించిపోయారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడమైనదని మండల విద్యాశాఖధికారి బి.మస్తాన్ నాయక్ తెలియజేశారు. మండలంలో మొత్తం 590 మంది విద్యార్థుల పదవతరగతి పరీక్షలు వ్రాయుచున్నారు. దీనికోసం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దోర్నాల నందు 290మంది, రవీంద్ర ఉన్నత పాఠశాల, దోర్నాల 150 మంది, వసంత జూనియర్ కాలేజీ, దోర్నాల నందు 150మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు వ్రాయుచున్నారు. పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపర్డెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్ నియమించారు. పరీక్షలు ఉదయం 9.30ని నుండి 12.45 వరకు జరుగుతాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్స్ తీసుకురావడాన్ని నిషేదించడమైనది. విద్యా ర్థులు అందరూ పరీక్ష కేంద్రానికి ఉదయం 9గంటలకు చేరుకోవాలన్నారు.

## శాఖ గ్రంథాలయంలో 'చదవటం నాకిష్టం'



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానికశాఖ గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ నిర్వాహకులు వర్ధన రాజ్ ఆధ్వర్యంలో చదవటం నాకిష్టం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను చదువుకున్నారు. అలాగే పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకాలను చదువుకుని జ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. గ్రామంలో విద్యార్థిని విద్యార్థులు అవకాశాన్ని సద్విని చేసుకొని గ్రంథాలయ అభివృద్ధికి చేయూతనివ్వాలని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులను వర్ధన్ రాజు కోరారు.

## వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ



మార్టూరు, మేజర్ న్యూస్: స్థానిక అమ్మ ఆశ్రమంలో బల్లికురవ మండలం కే.రాజు పాలెం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు దొడ్డా మహాలక్ష్మమ్మ 8వ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె అల్లుడు మార్టూరు మండలం కోనంకి వాస్తవ్యులు ఉప్పలపాటి చంద్రరావు అరుణ మనుమడు ఉప్పలపాటి హరికృష్ణ( రాజేష్) ధనలక్ష్మి అన్నదానం చేసి వృద్ధులకు నూతన వస్త్రాలు బహుకరించారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## టిడిపిలో వైసిపి నాయకులు చేరిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, వార్డు మెంబర్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు దర్గయ్య వారి అనుచరులతో కలిసి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని గూడూరి ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ హయాంలో ప్రజలకు న్యాయం జరగ లేదని, ప్రజలకు అభివృద్ధి చేద్దామన్న అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రజలకు అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో మేము తెలుగుదేశం పార్టీ సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో ఎరిక్షన్ బాబు చేసిన అభివృద్ధి మార్పు చూసి తాము టీడీపీలో చేరామని వారు తెలిపారు. రాష్ట్ర టి.ఎన్.టీ.యు.సి ప్రధానకార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, మండల కన్వీనర్, యేర్వ మల్లికార్జున రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మాబు, లాయర్ కాశయ్య. జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి వీరి సారథ్యంలో అభివృద్ధి పార్టీని బలోపేతం చేయడానికి చేరికలు ఏర్పాటు లు జరిగాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు దొడ్డ. శేషాద్రి, షేక్ మంజూర్, దేవయ్య, చంటి, ఈదర మల్లయ్య, నల్లగుంట్ల మాజీ సర్పంచ్ రామకృష్ణ శేఖర్ బాబు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు త్యాగాలను స్మరించుకుందాం

### అమరజీవి 124వ జయంతిలో ఎస్పీ దామోదర్ ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాలను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ దామోదర్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీతో పాటు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పడమటపల్లిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని, ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ కఠోర నిర్ణయంతో 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను అర్పించారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై అహింసాయుత సత్యాగ్రహం ద్వార ఆత్మబలిదానం చేసి ప్రత్యేక రాష్ట్రం అవతరణతో పాటు, భారతదేశంలో బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయినాడన్నారు. ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమై భవ్య భావోన్నత భవిష్య నిర్మాణానికి ప్రేరణ అని, ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా అజయ్ కుమార్, ఆర్ఐ రమణారెడ్డి, ఏఆర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామి వారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కనిగిరిని అభివృద్ధి చేయాలన్నదే ధ్యేయం

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరిని అభివృద్ధి చేయాలన్నదే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి సమీపంలోని పేరంగుడిపల్లి వద్ద నడికుడి శ్రీకాళహస్తి రైలు మార్గంలో ఇళ్ళు కోల్పోతున్న నిర్వాసితులను కలసి మాట్లాడారు.చెప్పిందే చేస్తా అండగా ఉంటా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యే భరోసా కల్పించడంతో అక్కడ రైల్వే పనులకు ఆటంకం తొలగిపోయింది. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి జగదీష్, తహసీల్దార్ రవిశంకర్, ఇతర అధికారులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

### టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరికీ విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. అదేవిధంగా పరీక్షలు ఎలాంటి ఒడిదుడుకులకు ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి అంటూ విద్యార్థులకు హితబోధ చేశారు. అందరికీ మరోసారి ఆల్ ది బెస్ట్ అంటూ ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కొన్ని సూచనలు చేయడం జరిగింది.

# ఆయుష్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

### ఐక్యపోరాటంతో హక్కులను సాధించుకుందాం

### ఆయుష్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆయుష్ ఉద్యోగులకు న్యాయం జరిగేంత వరకు ప్రభుత్వంపై ఐక్యపోరాటం చేద్దామని ఏపీఎన్‌హెచ్‌ఎం జేఏసీ హానరరీ చైర్మన్ ఏవీ నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయుష్ ఉద్యోగుల రాష్ట్ర సమావేశం సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో 14జిల్లాల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు. ఏపీఎన్‌హెచ్‌ఎం జేఏసీ హానరరీ చైర్మన్ ఏవీ నాగేశ్వరావు మాట్లాడుతూ ఆయుష్, ఎన్‌హెచ్‌ఎం, ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసి, పిఎఫ్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఏపీ ఎన్‌హెచ్‌ఎం జెఏసి చైర్మన్ దయామని మాట్లాడుతూ జీవో నెంబర్ 2ను సవరించి ఆయుష్ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చెయ్యాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐక్యపోరాటమే హక్కుల సాధనకు ఆయుధం అని, భవిషత్ పోరాటాల్లో ఎన్‌హెచ్‌ఎంలో పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగులు ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. ఆయుష్ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది దశాబ్దన్నారా కాలంగా పని చేస్తున్నా ఉద్యోగ భద్రత లేదు, పనికి తగిన వేతనం ప్రభుత్వాలు చెల్లించడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఆయుష్ ఉద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం నూతన రాష్ట్రకమిటీని ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ వీరే.....**

ఆయుష్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షునిగా ఏవి నాగేశ్వరావు, అధ్యక్షుడిగా డాక్టర్ రామానంద్, ఉపాధ్యక్షులుగా రషీద్, ఏ. శ్రీనివాసరావు, సంపత్, జనరల్ సెక్రటరీగా టి. అంజలీదేవి, సెక్రటరీగా డాక్టర్ సునీత, భాను బేగం, రమేష్, ట్రెజరర్‌గా ఎండి షఫీ, పది మంది కార్యవర్గ సభ్యులుగా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటి తరుపున ఆయుష్ నూతన కార్యవర్గాన్ని శుభాకంక్షలు తెలియజేశారు.

## పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శం

### - గొట్టిపాటి లక్ష్మి -



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికి ఆదర్శం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి డాక్టర్ లక్ష్మి ఘన నివాళి అర్పించారు. తెలుగురాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన త్యాగం చిరస్మరణీయమని మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకితమవుదామని డాక్టర్ లక్ష్మి కోరారు.

## ప్రఖ్యాత సేవా పురస్కారం అందుకున్న చిట్యాల




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద గొల్లపల్లి గ్రామానికి చెందిన చిట్యాల విజయ భాస్కర్ రెడ్డికి దక్షిణ భారతదేశంలో ప్రతీ ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే 'సిఎస్ఆర్ సౌత్ ఇండియా సమ్మిట్' ఈ సంవత్సరం హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదికలో ఆదివారం నిర్వహించారు. ఈ సంస్థ ఇచ్చే ప్రఖ్యాత సేవా పురస్కారాలకు పలు సహాయ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రధాన ఉత్సవాలకి తెలంగాణా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ప్రొఫెసర్ కోదండరాం, నటి పూనం కౌర్, పలువురు ఐఏఎస్ అధికారులు, పలు ఎన్జీవో సంస్థలు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ సౌత్ ఇండియా సమ్మిట్ ఫౌండేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పురస్కారానికి దక్షిణాది రాష్ట్రాల నుండి ఎంతో మంది సమాజ హితులు పోటీ పడగా జ్యూరీ ప్యానెల్ "వ్యక్తిగత కేటగిరి" లో చిట్యాల విజయ భాస్కర్ రెడ్డిని ఎంపిక చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ స్టేట్ జాయింట్ సెక్రటరీ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డుతో రెట్టింపు ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సేవా కార్యక్రమాలలో తన వెన్నంటు ఉంటూ ప్రతీ కార్యక్రమాలలో తనకు తోడుగా ఉంటూ వస్తున్న కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.

## పొట్టి శ్రీరాముల విగ్రహానికి వైసిపి నేతల నివాళి



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల ఆంధ్ర రాష్ట్ర పితా అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భముగా చీరాల మాజీ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు సూచనలతో చీరాల కామదేను కాంప్లెక్స్ వద్దగల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష, త్యాగ ఫలితంతో సాధించిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల బోర్డు మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల కార్యవర్గ శాశ్వత కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. 75,76 సంవత్సరాల పూర్వ విద్యార్థుల వార్షికోత్సవ సభ సన్మాన గ్రహీతలు, ముఖ్య అతిధుల పేర్లు ఖరారు చేశారు. తదుపరి 23.03.2025 న నిర్వహించనున్న సమావేశంలో వార్షికోత్సవ కార్యక్రమ నిధులు కేటాయింపు ఖరారు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి కొలగాని సత్యనారాయణ, తోట రామాంజనేయులు, సుంకర శేషగిరి, డాక్టర్ పిసి సాయి బాబు, ఎస్ బి వి తిలక్, గంటా శంకర్రావు, ఇనుపగోళ్ళ రంగారావు, ఖాజా ఖాన్, పేరం వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసరావు, బెండపూడి శ్రీరామచంద్రమూర్తి, చిలక మర్తి శ్రీరామ శర్మ, గోగన రమణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: నీలంపాటి శ్రీ లక్ష్మి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా సోమ వారం అన్న దాన కార్యక్రమం నిర్వహి స్తున్న ట్లు కట్టేకోట హరీష్ తెలిపారు. చింతలపాలెం రోడ్డు లోని చెన్నారెడ్డి వెంచర్ దగ్గర నీలం పాటి అమ్మవారి తిరునాళ్ల సంద ర్భంగా అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు హరీష్ తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదలు స్వీకరించాలని కోరారు.

## పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకుందాం: సిఐ రామారావు



దర్శి, మేజర్‌న్యూస్: భాషా ప్రయుక్త రాష్ట్రాల పీత మహుడు, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని దర్శి సిఐ వై.రామారావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దర్శి సబ్ ఇన్స్పెక్టర్ మురళి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిదులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రామారావు, విశ్రాంత డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్, గంగవరపు ఆదినారాయణ, కపురం శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

**వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో..........**



దర్శనపూరి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను అధ్యక్షురాలు దేసు సంధ్యా రాణి, కార్యదర్శి కొల్లూరి సుశీల, కోశాధికారి తెల్లాకుల సత్య లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ మునగా లక్ష్మి, వాసవియన్స్ చిన్నమన గుండ్ల మహేశ్వరీ, పోలేపల్లి సౌజన్య, బండారు శ్రీలక్ష్మి, చంద లూరి సావిత్రి, పరుచూరు సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి తీపి హెచ్చరిక జారీ చేసిన ఏబీవీపీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చెప్పడానికి కూడా బాధాకరంగా ఉన్నాయని అన్నారు అఖిల భారత విద్యార్థి పరిషత్ జాతీయ కార్యదర్శి యాచేంద్ర. బాపట్ల పట్టణం కాపు కళ్యాణ మండపంలో అఖిలభారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. తొలుత రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రిటైర్డ్ రీడర్ డాక్టర్ యూ వరలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలసి ఏబీవీపీ కార్యక్రమాల్లో చేపట్టిన పనులను గుర్తు చేసుకున్నారు. దక్షిణ భారత సంఘటన కార్యదర్శి ఎస్ శివకుమార్ మాట్లాడుతూ దేశంలోని 57 లక్షల మంది పైగా సభ్యత్వాలతో ఉన్న ఏకైక సంఘం ఏబీవీపి అన్నారు. ఐటిఐ నుండి ఐఐటి వరకు అన్ని రంగాలలోని విద్యార్థులు పనిచేసేలా దేశవ్యాప్తంగా 14 విభాగాలు ఏర్పాటు చేసి ఆయా విభాగాలలో విద్యార్థులను సంఘటితపరచి విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ బావి భారత పౌరులుగా యువతను తీర్చిదిద్దుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి చిరిగే శివ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నూజెండ్ల శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

- **నియోజకవర్గంలోని 18 కేంద్రాల్లో హాజరు కానున్న 3094 మంది విద్యార్థులు**
- **పరీక్షా కేంద్రాల వద్ద సెల్ ఫోన్ నిషేదం..**
- **పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
- **జీరాక్స్ కేంద్రాలు మూత**

అద్దంకి, మేజర్‌న్యూస్: పదోతరగతి పరీక్షలు సమర్థంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరిగే పరీక్షలకు నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో కలిపి 18 పరీక్షా కేంద్రాల ద్వారా 3094 మందిపరీక్షలు వ్రాయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గాలి, వెలుతురు ఉండేలా చూశారు. పరీక్షకేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ అయినా సరే చరవాణి మాట్లాడాల్సివస్తే.. అవసరం, సమయం, మాట్లాడిన వ్యక్తి హెూదా, అంశం.. తదితర వివరాలు పుస్తకాల్లో నమోదు చేయాల్సి ఉంటుందని చీరాల ఉపవిద్యాధికారి డి. గంగాధరరావు తెలిపారు. పరీక్షా కేంద్రాల వెలుపల 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష ముగిసే వరకు అందుబాటులోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా పరీక్ష రాసే విద్యార్థులకు మంచినీరు, వైద్యసదుపాయం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. గత అనుభవం దృష్ట్యా కొన్ని ప్రత్యేక కేంద్రాల్లో జరుగుతున్న పరీక్షల గురించి నిఘా పెంచినట్లు వెల్లడించారు. హాల్ టిక్కెట్ పొందని వారెవరైనా ఉంటే వెంటనే వాట్సాప్ ద్వారా పొందేందుకు అవకాశం కల్పించారు.పరీక్షా సమయానికి గంట ముందుగా కేంద్రం వద్దకు చేరుకోవాలన్నారు.పరీక్షల సమయంలో ఏదేని సమస్య ఎదురైనపుడు హెల్ప్ లైన్ చరవాణి నంబరు 99089 50415 నంబరును సంప్రదించ వచ్చని ఉపవిద్యాధికారి తెలిపారు. అద్దంకిలో ఆరు కేంద్రాల ద్వారా 1107, బల్లికురవలో మూడు కేంద్రాల ద్వారా 488 (వైదన కేంద్రంలో 246 అద్దంకి మండల విద్యార్థులు), జే.పంగులూరు రెండు కేంద్రాల ద్వారా 386, సంతమాగులూరు నాలుగు కేంద్రాల ద్వారా 703, కొరిశపాడు మూడు కేంద్రాల ద్వారా 460 మంది పరీక్షలు రాయనున్నారు.

**హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం..**

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అందుబాటులోని ఆర్టీసీ బస్సు ఎక్కి హాల్ టికెట్ చూపినట్లయితే పరీక్షాకేంద్రం వరకు ఉచితంగా రవాణా సదుపాయం కల్పించినట్లు అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్ : మండలంలోని అల్లూరు గ్రామంలో బుడె సాహెబ్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ మెడికల్స్, గుంటూరు ఒమేగా హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పైగా పేషెంట్స్ పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ పాప్ స్మేర్, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ డిజిటల్ మామోగ్రఫీ నిర్వహించడం తోపాటు ఉచిత ఆంకాలజిస్ట్ కన్సల్టేషన్ సేవలను అందించారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం జి.నాగ కిషోర్, డాక్టర్.నన్నపనేని రాజీవ్ మోహన్ తమ అమూల్యమైన వైద్య సేవలను అందించారు. శిబిరంలో పాల్గొన్న పేషంట్లని ఉద్దేశించి క్యాన్సర్ అంటే ఏమిటి అది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు స్క్రీనింగ్ టెస్ట్ లు ఎప్పుడు చేయించుకోవాలి ఎలా చేయించుకోవాలి తదితర విషయాన్ని వివరిస్తూ ఇదివరకే క్యాన్సర్ బారిన పడిన పేషెంట్స్ కి వాడాల్సిన మందులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్. షేక్ ఫజుల్ రెహమాన్ సొసైటీ తరపున అందించే సేవలను వినియోగించుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా అధునాతన పరికరాలు అత్యధిక సిబ్బందితో గుంటూరు నుండి విచ్చేసి విశిష్ట సేవలు అందించిన గుంటూరు ఒమేగా హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రీనివాస్, పాస్టర్ సామ్యూల్, హెల్త్ కేర్ మెడికల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20న ఆర్డీవో ఆఫీసుల వద్ద ధర్నాను జయప్రద్రం చేయండి



దొనకొండ, మేజర్‌న్యూస్: వెనుకబడ్డ దొనకొండకి వెలుగొండ నీరు రావడంతోనే మండలం అభివృద్ధి చెందుతుందని దొనకొండ సిపియం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అన్నారు. సిపియం ప్రజా చైతన్య యాత్ర వెలుగొండ ప్రాజెక్టుకి 2వేల కోట్లు నిధులు ఇచ్చి పూర్తిచేసి మొదటి టన్నెల్ నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరుతూ దొనకొండ మండలంలోని రుద్రసముద్రం మల్లంపేట మంగినపూడి అనంతవరం చిలకలపల్లి రాగమక్కపల్లి ఇండ్ల చెరువు గంగదేవపల్లి గ్రామాలలో సిపియం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ప్రచారంలో నిర్వహించారు. ఈ నెల 20వ తేదీన మార్కాపురం ఆర్డీవో ఆఫీసు వద్ద జరిగే ధర్నాలో రైతులు కార్మికులు కూలీలంతా పెద్ద సంఖ్యలో పాల్గొవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996 లో వెలుగొండ ప్రాజెక్టుకి శంకుస్థాపన చేసి ఇప్పటికీ 29 సంవత్సరాలు అయిన ఇంత వరకు పూర్తి చేసి నీరు విడుదల చేయకపోవడం పాలక పార్టీల నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఎవరు ముఖ్యమంత్రి అయినా ఎక్కువ నిధులు కేటాయించక పోవడమే అసలు కారణం అని విమర్శించారు ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు ఇచ్చే వరకు సిపియం పోరాడుతుందని ప్రజలంతా ఈపోరాటాలకి మద్దత్తు తెలపాలని కోరారు. సిపియంపార్టీ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20న మార్కాపురం కనిగిరి ఒంగోలు ఆర్డీఓ ఆఫీసుల వద్ద ధర్నాలు ఆందోళనలు చేస్తుందని ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు తాండవ రంగారావు, సిపియం దొనకొండ శాఖ కార్యదర్శులు కుందుర్తి చిన్న నరసింహులు, కోలా కిరణ్ కుమార్, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చిన నాగమల్లిఖార్జున



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగుడిపాడు పంచాయతీ గ్రామంలో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు నాగమల్లికార్జున తన సొంత నిధులతో నీటి ట్యాంకుతో ప్రజల అవసరాలను తీర్చారు. దీంతో గ్రామస్థులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయం



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక బ్రాహ్మరావుపేట రామాలయం నందు అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని ఆర్యవైశ్యలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్యసంఘం అద్యక్షుడు కాళ్ళ హనుమంతరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహా పురుషుడు సత్యము అహింస అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి పట్టుదలతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొనకొండ టౌన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పరుచూరి రమేష్ శివశంకర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేమూరులో పొట్టి శ్రీరాములు జయంతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయన విగ్రహానికి పూల మాల వేసిన నివాళు ల ర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన మహనీయుని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వేమురు మెయిన్ రోడ్ లోని పొట్టి శ్రీరాములు,రోశయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ మధుసూదన్ రావు, కొలిపాకుల శివశంకర్,అత్తోట శ్రీనివాసరావు,దుంపా గణేష్, మట్టుపల్లి, కల్వ వెంకటసుబ్బయ్య గుప్తా, మటుపల్లి శేషగిరి,గొడవర్తి వేణు,బుస్సా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఎగ్జామ్స్ సెంటర్స్ వద్ద తగు భద్రత చర్యలు చేపట్టండి




కనిగిరి, మేజర్‌న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా భద్రతా చర్యలు చేపట్టాలని కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పట్టణంలోని 8 ఎగ్జామ్స్ సెంటర్లలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుందన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఎగ్జామ్స్ సెంటర్స్ వద్ద తగు భద్రత ఏర్పాట్లు చెయ్యాలని డీఎస్పీని కోరారు. సానుకూలంగా స్పందించిన డీఎస్పీ పరీక్షలు నిర్వహిస్తున్న ఎగ్జామ్స్ సెంటర్స్ వద్ద డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో తగు భద్రత ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గూడూరి సురేష్, మండల కన్వీనర్ ఇఫ్రాజ్, అఖిల్, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచపల్లి పూర్ణచంద్ర రాజు, మండల కన్వీనర్ నజీముద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాయితీపై వ్యవసాయ పరికరాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: 2024-25వ సంవత్సరానికి దొనకొండ మండలానికి 6 లక్షల రూపాయలని కేటాయించినట్టు మండల వ్యవసాయధికారి లక్ష్మీ నారాయణ తెలిపారు. రైతులకి అవసరమైన 38 యంత్ర పరికరాలని 50 శాతం లేదా ప్రభత్వం నిర్ణయించిన సబ్సిడీ పై అందచేయునట్లు తెలిపారు అవసరమైన రైతులు రేపటి నుండి రైతు సేవా కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ రైతులకి 6, ఎస్టీ రైతులకి 2 పరికరాలని కేటాయించినట్లు తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్లు (8)తైవాన్ పంపులు (13) రోటావేటర్ 1ట్రాక్టర్ తో నడిచే గొర్రు నాగలి గుంటక, విత్తనం గొర్రు లాంటివి (16) ఉన్నాయని తెలిపారు. ఈ పథకం క్రింద లబ్ధి పొందుటకు చిన్న సన్న కారు రైతులు అర్హులని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్ కార్డు పట్టాదార్ పాసుబుక్ నకలు ట్రాక్టర్ సామాన్లకి ఐతే ట్రాక్టర్ రిజిస్టర్ నకలు ఎస్సీ, ఎస్టీ రైతులు తప్పని సరిగా కుల ధ్రువీకరణ పత్రం తీస్కొని సంభంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించి ఆన్లైన్ పద్ధతిలో నమోదు చేసుకోవాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మంతనాల గ్రామంలో భూమని మంతయ్య కూతురి వారి వివాహ వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. టీడీపీ మండల ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, షేక్ మాబు, లాయర్ కాశయ్య, చంటి, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, షేక్ మంజూరు, నల్లగుంట్ల మాజీ రామకృష్ణ, శేఖర్ బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో 10వ తరగతి చదువుతున్న 560 విద్యార్థులు ఉన్నారని ఎంఈఓ కే.సురేఖ పరీక్షలు నిమిత్తం కొండపిలో మూడు సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె కొండపిలోని పొదిలి రోడ్డులో ఉన్న చాణుక్య జూనియర్ కళాశాల నందు 200 మంది విద్యార్థులు, టంగుటూరు రోడ్‌లో ఉన్న గురుకుల పాఠశాల నందు 231 మంది విద్యార్థులు, కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 129 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు ఆమె తెలిపారు.

# వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వెలిగండ్ల బస్టాండ్ సెంటర్ నందు శనివారం కరపత్రాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల సాధనకై పశ్చిమ ప్రాంత ప్రజానేకం సాగించిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా 1991వ సంవత్సరములో వెలుగొండ ప్రాజెక్టు మంజూరు అయింది .ప్రాజెక్టు పూర్తయితే వెలిగండ్ల మండలంలో 17600 ఎకరాలకు సాగు భూమి నీటిని ఉపయోగించుకోవచ్చని, మంచినీరు లభించి క్లోరైడ్ రక్కసినుండి కాపాడుకోవచ్చన్నారు. మండలంలో ఇరిగేషన్ ఆయకట్టు చెరువులు 8 ఉన్నాయని వాటి కింద కూడా దాదాపు 4000 ఎకరాల పారుదలకు అనుకూలంగా ఉందనివారన్నారు. ప్రాజెక్టు పూర్తి అయి నీరు వదిలితే భూగర్భ జలాలు పెరిగి బోర్లకు నీళ్లు అందుతాయని, పశ్చిమ ప్రకాశం రూపురేకులు మారుతాయని, వెనుకపాటు తనం పోతుందని, ఇంతటిప్రాధాన్యత గల ప్రాజెక్టును పూర్తి చేయటంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారని వారన్నారు. శంకుస్థాపన జరిగిన దూబగుంట లోనే ట్రిబుల్ ఐటీని నిర్మించాలని ,నడికుడి శ్రీకాళహస్తి రైల్వే నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ వైద్యశాలల్లో ఆరోగ్య సేవలు ,మౌలిక వసతులు మెరుగుపరచాలని, స్థానిక పార్లమెంటు, శాసనసభ్యులు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి అవసరమైన అభివృద్ధి పనులు చేపించాలని వారన్నారు. పై అభివృద్ధి పనులు చేపట్టాలని ఈనెల 8 వ తారీకు నుంచి 17 వ తేదిదాకా సిపిఐఎం ప్రజా చైతన్య యాత్రలు చేపట్టిన సందర్భంగా 20 గురువారం కనిగిరి ఆర్టీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదయాలని కోరుతూ, ఈ నిరసన కార్యక్రమానికి మండలములో ఉన్న ప్రజానీకం, రైతులు, ఉద్యోగ, కార్మికులు కదిలి రావాలని వారు కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి జయంతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం వాసవి క్లబ్ భట్టిప్రోలు, ఆర్యవైశ్యయువజన సంఘం,మండల ఆర్య వైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ కుబేర వనిత భట్టిప్రోలు వారిచే, గ్రామంలోని రథం సెంటర్,తహసిల్దారు ఆఫీస్,టీఎమ్ రావు హైస్కూల్ నందు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలదండలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా విచ్చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,వాసవి క్లబ్ ఐపిసి చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు అచ్యుత నాగ రమేష్,సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస రావు,మద్దుల చంద్ర కిషోర్, టీఎం రావు హై స్కూల్ హెచ్ఎం చందలూరు రామకోటేశ్వరరావు,వాసవి క్లబ్ డిపిఓ బూర్లె రామ ప్రసాద్, చెన్నా వెంకటేశ్వరరావు,మద్దుల మహా వెంకటేశ్వరరావు, పర్యా వరణ మిత్ర మద్దుల రాజారాం,మానేపల్లి లక్ష్మీనరసింహారావు (నాని)తమ్మన సుబ్బారావు,పులికొండ మల్లికార్జున రావు, ఆర్యవైశ్య ప్రముఖులు,యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలనువాసవి క్లబ్ సభ్యులు బూర్లె వెంకట చంద్రశేఖర రావు,కొత్త నాగ వెంకట రవితేజ విడెల శ్రీనివాసరావు, వాసవి క్లబ్ కుబేర వనిత సభ్యులు మద్దుల లక్ష్మీ ప్రియ,తూనుగుంట్ల బేబీ రాణి,మద్దుల లక్ష్మీ ప్రియలు పర్యవేక్షించారు.

# యువతకు స్ఫూర్తిదాయకం పొట్టి శ్రీరాములు జీవితం: ఏఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్: శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124 వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి అడిషనల్ ఎస్పి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని, పలుమార్లు జైలుకు వెళ్ళిన గాంధేయవాది అని వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస కు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి తమిళనాడు రాష్ట్రంలో వున్న తెలుగు వారు పడుతున్న కష్టాలకు చలించి, ఆంధ్రులు పడే ఇబ్బందులకు పరిష్కారం భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములుమరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని ప్రతి తెలుగు వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. నేటి యువత పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అహర్నిశలు పట్టు విడవకుండా కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎస్.బి సి.ఐ నారాయణ, ఆర్ఎస్ఐ సుధాకర్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మలమడక, బొప్పూడివారిపాలెం గుడిలో దొంగతనాలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్మలమడక, బొప్పుడివారిపాలెం గ్రామాలలోని శివాలయం, ఆంజనేయస్వామి, పోలేరమ్మ తల్లి, భక్తాంజనేయ స్వామి గుడిలో గురువారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. ఆలయ పూజారులు ఇచ్చిన సమాచారం మేరకు ముండ్లమూరు ఎస్సై వై.నాగరాజు, దర్శి సీఐ వై.రామారావు దొంగతనం జరిగిన ఆలయాలను పరిశీలించారు. జమ్మలమడక శివాలయం, ఆంజనేయ స్వామి గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు గుడి తాళాలు పగలగొట్టి, సీసీ కెమెరాల వైరులు కట్ చేసి గుడిలోకి ప్రవేశించి అమ్మవారి మెడలోని 10 తులాల మంగళసూత్రం, 1/2 కేజీ ఉన్న వెండి ఉత్సవ విగ్రహం, కిరీటము, తొడుగులు, ఇతడి వస్తువులను, ఉత్సవ మూర్తి కి చెందిన రెండు తులాల బంగారు తాళిబొట్టు, రెండు తులాల బంగారు ముక్కుపుడక దొంగలు ఎత్తుకెళ్లినట్టు, అలాగే శివాలయం హుండీ పగలగొట్టి సుమారు రూ 40 వేలు, ఆంజనేయ స్వామి గుడిలోని హుండీ పగలగొట్టి సుమారు రూ 10 వేలు దొంగతనం జరిగినట్లు చెప్పారు. బొప్పూడి వారిపాలెంలోని భక్తాంజనేయ స్వామి ఆలయం తాళాలు పగలగొట్టి లోపలకు ప్రవేశించి గుడిలో విలువైన వస్తువులు లేకపోవడంతో ఎదురుగా పోలీసులు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాను దొంగలు తీసుకువెళ్లారు. గ్రామ పొలిమేరలో ఉన్న పోలేరమ్మ తల్లి గుడి తాళాలు పగలగొట్టి గుడి లోపల రెండు హుండీలు లో ఉన్న సుమారు రూ.50 వేలు డబ్బులు తీసుకువెళ్లారు. దొంగతనాలు జరిగిన రెండు గ్రామాల్లోని ఆలయాలను ముండ్లమూరు ఎస్సై వై.నాగరాజు, దర్శి సిఐ వై. రామారావు పరిశీలించారు. ఒంగోలు నుండి క్లూస్ టీం, పోలీస్ డాగ్ స్క్వాడ్‌తో గుడిలోనీ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ వై.రామారావు మాట్లాడుతూ రెండు గ్రామాల్లోని ఆలయాల్లో దొంగతనం చేసిన దొంగలను త్వరలోనే పట్టుకొని అరెస్ట్ చేయటం జరుగుతుందని ఆలయాల్లో పోయిన సొమ్మును రికవరీ చేస్తామని తెలిపారు.

## ఎన్.ఎస్.పి కాలువను పరిశీలించిన ప్రజా చైతన్య యాత్ర బృందం




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా మోదేపల్లి వరకునీరు వచ్చి పంటలతో కలకలలాడే ప్రాంతంనేడు సాగరు నీరురాక వర్షాధార పంటల పై ఆధారపడాల్సి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని సిపిఎం బృందం తెలిపారు.ఏటా కాలువలు రిపేర్ పేరుతో కోట్లది రూపాయలు ఖర్చు పెడుతున్న సాగర్ చివరి భూము ల దాకా నీరందే పరిస్థితులు కాన రావట్లేదు అన్నారు. గతంలో జీవనది గుండ్లకమ్మ నీటిని నాయు డుపాలెం వద్ద ఎన్ఎస్పి కాలువలోనికి కలిపి సాగర్ చివరి భూముల వరకు నీరు ఇవ్వచ్చని సర్వే చేశారని అది కాగితాలకే పరిమిత మైందని మరల సర్వే చేసి ప్రభుత్వం ద్వారా నిధులు అందేలా చేసి ప్రభుత్వ అధికారులు సాగర్ చివరి భూములకు నీరు అందేలా చూడాలని సిపిఎం ముం డ్లమూరు మండల కమిటీ డిమాండ్ చేశారు.

## బహిరంగ మద్యపాన నిషేధం అమలు చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బహిరంగ మద్యపానం రోజు రోజుకీ ఎక్కువవ్వడం వలన మద్యం చలివేంద్రం తరహాలో ప్రతి వైన్స్ వద్ద కూల్ డ్రింక్స్ మాదిరిగా పబ్లిక్ గా సేవిస్తున్న దుస్థితి ఎక్కువయ్యిందని మద్యం వ్యతిరేకులు నేటి దిన పత్రిక సూర్య రిపోర్టర్ తో తెలిపారు. మీ పత్రిక ద్వారా ప్రభుత్వానికి సందేశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం అమ్మకాల ఆదాయంలో పదిశాతం మద్య విమోచన ప్రచారం కోసం కేటాయించాలని కోరారు. యువత,పిల్లలు వీటి బారిన పడకుండా ఉండేందుకు బహిరంగ మద్యపానం నిర్వహణను కఠినం చేయాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో స్థానికులతో మద్య విమోచన కమిటీలు ఏర్పాటు చేసి బహిరంగ మద్యపాన నిషేదం అమలు చేయించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మద్యం మత్తు పదార్థాలు గుట్కా వంటి వాటిని ప్రభావితం చేసే ప్రచార ప్రకటనలు నియంత్రణ చేయాలన్నారు. మద్యం బ్రాండ్ కు చెందిన ప్రముఖ కంపెనీల మినరల్ వాటర్ ప్రకటనలు టీవీల్లో రావడం పత్రికల్లో నిషేధిత గుట్కా,పాన్ ను పోలిన ప్రకటనలు వెలువడకుండా కఠినం చేయాల్సిన అవసరం గుర్తించాలన్నారు. మద్యపానం ఎక్కువ కావడం వలన ప్రతి కూడలి లోనూ అనర్థాలు ఎదురవుతున్న దుస్థితి వుందన్నారు. గంజాయి నియంత్రణ ఈగల్ నిర్వహణలో బహిరంగంగా మద్యం సేవించే వారిని కట్టడి చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. మద్య పానం వలన 35 ఏళ్ళకే మరణాలకు గురయ్యి భార్య పిల్లలు తల్లిదండ్రులు అభాగ్యుల వుతున్నారన్నారు. మద్య పానం మోజు తగ్గించాలని డిమాండ్ చేశారు.